Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 289 | హైదరాబాద్ | బుధవారం 02 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కొండా సురేఖపై వేటు తప్పదా?

## ఢిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డి

### అధిష్ఠానంతో చర్చించనున్న సీఎం

### చిన్నారెడ్డిపైనా చర్యలు

### వారిద్దరిపై రేవంత్ అసంతృప్తి





మంత్రి కొండా సరేఖపై వేటు తప్పదా? ఆమె కుమార్తె సుస్మిత ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎవరెన్ని చెప్పినా అధిష్ఠానం మాత్రం ఆమెపై వేటు వేసేందుకే సిద్ధమైందా అన్న చర్చ జరుగుతోంది. కొండాపై వేటు వేసే క్రమంలో చివరిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయం తెలుసుకునేందుకు పెద్దలు ఆయనను ఢిల్లీకి పిలిపించారా అన్న చర్చ జరుగుతుంది. రేవంత్ మంగళవారం ఢిల్లీకి వెళ్లారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఈ పర్యటనలో ఆయన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితర నేతలను కలిసే అవకాశం ఉంది. అలాగే, పలువురు కేంద్ర మంత్రులతో కూడా ఆయన సమావేశం కానున్నారు. అదేసమయంలో అధిష్టానం అనుమతితో గత కొన్ని రోజులుగా వార్తల్లో ఉన్న మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పర్యటనలో బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి మంత్రి సురేఖ, ప్రణాళిక

- మిగతా 2వ పేజీలో



# ఉగ్రవాద పోషకులను సహించడానికి వీల్లేదు

## ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలు వద్దు

- సామూహికంగా పోరాడాలి.. నిర్ణయాత్మక చర్య తీసుకోవాలి
- 'భద్రత, అనుసంధానం, అవకాశాల'పై దృష్టి పెట్టాలి
- ఎస్సీఓ సదస్సులో మోదీ పిలుపు
- ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని స్పష్టీకరణ



# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అసెంబ్లీని స్తంభింపజేస్తాం

## బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 01 (ప్రజాతీర్పు)

ప్రపంచస్థాయి విద్యావ్యవస్థ అంటూ గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను నెలల తరబడి చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు అందడం లేదని, అద్దెలు, విద్యుత్ బిల్లులు, యూనివర్సిటీ ఫీజులు, ఇతర నిర్వహణ ఖర్చులు చెల్లించలేక యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్

- మిగతా 2వ పేజీలో

# వెయ్యి రోజులు.. వెయ్యి తిప్పలు

## నెరవేరిన హామీలెన్ని, గ్యారెంటీలెన్ని?



- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే నిర్బంధాలు
- నల్లగొండకు వెళ్లకుండా నన్ను నిర్బంధించారు
- అరెస్టులు, కేసులతో పోరాటాన్ని ఆపలేరు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- నితిన్ నబీన్ ఫోన్, పోరాటాలకు భరోసా

హైదరాబాద్, సెప్టెంబరు 01 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిందంటూ 'ప్రజాపాలన'పేరుతో ప్రచారం చేసుకుంటుందని, అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారెంటీల్లో ఎన్ని నెరవేర్చారో? చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అత్యంత ఆందోళనకరమైన, దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటుందని, ప్రజలు వెయ్యి తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఎమర్జెన్సీ కంటే భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇది 'ప్రజాపాలన కాదు.. ప్రజా వంచన పాలన' అని ధ్వజమెత్తారు. నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం

- మిగతా 2వ పేజీలో



# వెయ్యి దాటిన నేపాల్ మృతులు

## 4,400 మంది గల్లంతు

- సొరంగంలో 900మంది కార్మికులు.. కొనసాగుతున్న సహాయక చర్యలు
- నువాకోట్‌లో కుళ్లిన స్థితిలో 23 మృతదేహాలు
- వ్యాధులు ప్రబలే ప్రమాదం: యూఎన్‌వో
- త్రిభువన్ త్రిశూలి పాఠశాల నిర్మాణానికి భారత్ హామీ
- మళ్లీ వరద హెచ్చరికలతో భయం భయం

- 2లో



- 2లో

# ప్రధానిగా రాహుల్‌కే టీవీకే మద్దతు

## కాంగ్రెస్ నేత తారాహై కత్బర్ట్.. విభేదాలు ఊహాగానాలే

### సీఎం విజయ్ పనితీరు భేష్

### రాహులే ప్రధాని అభ్యర్థి: ఎండీఎంకే నేత వైకో



# తెలంగాణకు తుమ్మిడిహెట్టి ప్రాణహితం

## 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి సహకరించండి

### గ్రావిటీ నీటి మళ్లింపునకు అనుమతించండి

### మహారాష్ట్ర జల వనరుల అధికారులకు తెలంగాణ అధికారుల బృందం వినతి

### మూడు వారాల అనంతరం మరోమారు సమావేశం కావాలని నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 01 (ప్రజాతీర్పు)

తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లిచ్చేందుకు ప్రాణహిత జలాలే ప్రాణాధారమని, వాటిని గరిష్ట స్థాయిలో గ్రావిటీ పద్ధతిన వినియోగించుకునేందుకు 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించుకునేందుకు సహకరించాలని మహారాష్ట్రను తెలంగాణ మరోమారు కోరింది. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణ అనుమతుల అంశమై మంగళవారం కేంద్ర జల సంఘం చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి తెలంగాణ నుంచి శాఖ కార్యదర్శి శ్రీధర్, సలహాదారు

- మిగతా 2వ పేజీలో



# ఉక్రెయిన్‌పై రష్యా దాడిలో భారతీయుడి మృతి

## తెలంగాణకు చెందిన గణేశ్‌కు గాయాలు

లండన్, సెప్టెంబరు 01

ఉక్రెయిన్‌పై రష్యా వరుసగా ఆరో రోజు రాత్రి కొనసాగించిన దాడుల్లో ప్రభుత్వ రైల్వే సంస్థ ఉక్ర్‌జలిజ్‌నిట్సియాలో పనిచేసే భారతీయుడొకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని గుజరాత్‌కు చెందిన సుదర్శన్ భవిలాల(40)గా, క్షతగాత్రుడిని తెలంగాణకు చెందిన గణేశ్ కల్లెడ(35)గా గుర్తించారు. ఆస్పత్రిలో చికిత్స

- మిగతా 2వ పేజీలో

# ఉగ్రవాద పోషకులను సహించడానికి వీల్లేదు

**బిష్కెక్, సెప్టెంబరు 01**



ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుంటున్న దేశాలను సహించడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంగా చేశారు. కొన్ని దేశాలు ఉగ్రవాద మూకలను ఒక సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా పాకిస్తాన్‌పై మండిపడ్డారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సామూహిక పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) వార్షిక శిఖరాగ్ర సదస్సులో మోదీ ప్రసంగించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సహా వివిధ దేశాల అధినేతలు హాజరయ్యారు. మానవాళికి ముప్పుగా మారిన ఉగ్రవాద వ్యవస్థను పూర్తిగా పెకిలించివేయడానికి ఎస్సీఓ కూటమి ఐక్యంగా పని చేయాలని, నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని మోదీ సూచించారు. ఉగ్రవాదాన్ని ఒక విధానపరమైన సాధనంగా వాడుకుంటున్న దేశాలకు గట్టి హెచ్చరిక జారీ చేయాలని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఎవరికీ ఎప్పటికీ 'వ్యూహాత్మక ఆస్తి'కాజాలదని స్పష్టంచేశారు. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ కార్యక్రమాన్ని(బీఆర్‌ఐ) పరోక్షంగా ప్రస్తావించారు. ఎస్సీఓ చార్టర్ మౌలిక స్ఫూర్తి ప్రకారం.. ఇలాంటి అనుసంధాన ప్రాజెక్టులు అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించేలా ఉండాలని స్పష్టంచేశారు. ప్రధాని ఇంకా ఏం మాట్లాడారంటే..

"ఉగ్రవాద భూతం మొత్తం మానవాళికి తీవ్ర సవాలుగా మారింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో మనం కేవలం చర్యప్రతిచర్య విధానానికే పరిమితం కాకూడదు. ఉగ్రవాదానికి నిధుల సమకూర్చడం, నియామకాలు, ఉగ్రవాద భావజాల వ్యాప్తి, ముష్కరుల సురక్షిత స్థావరాలకు సంబంధించిన మొత్తం వ్యవస్థను నిర్మూలించాలి. మనం ఒకే గళం వినిపించాలి. ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని స్పష్టం చేయాలి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దేశాలకు తగిన బుద్ధి చెప్పాలి. నేడు పశ్చిమాసియా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

నేటి పరస్పర అనుసంధానిత ప్రపంచంలో ఒక ప్రాంతంలో తలెత్తే సంఘర్షణ కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాదు. పశ్చిమాసియా సంక్షోభ ప్రభావం ప్రపంచమంతటా కనిపిస్తోంది. ఇది ఇంధన భద్రత, సముద్ర వాణిజ్యం, సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనివల్ల గ్లోబల్ సౌత్ దేశాలు అత్యధికంగా నష్టపోతున్నాయి. ఉద్రిక్తతలు, సంఘర్షణలను యుద్ధభూమిలో కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని భారతదేశం నిరంతరం పిలుపునిస్తోంది. శాంతి, స్థిరత్వంలో కూడిన యురేషియా (యూరప్‌ఆసియా) మన ఉమ్మడి ఆకాంక్ష. ఇది అఫ్గానిస్తాన్ లోని శాంతి, స్థిరత్వంతో కూడా ముడిపడి ఉంది. అఫ్గానిస్తాన్ ప్రజల అభివృద్ధికి భారత్ తోడ్పాటు అందిస్తూ వస్తోంది. ఇకపైనా అందిస్తూనే ఉంటుంది. దేశాల మధ్య అనుసంధానాన్ని మరింత మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. మా ర్కెట్లను అనుసంధానించే, వాణిజ్యాన్ని సులభతరం చేసే, అభివృద్ధికి కొత్త మార్గాలను తెరిచే అన్ని ప్రయత్నాలకూ భారత్ మద్దతు ఇస్తోంది. అయితే, అటువంటి ప్రయత్నాలు అన్ని దేశాల సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడం కూడా అంతే అవసరం. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు ప్రధాన అంశాలపై మనం దృష్టి పెట్టాలి. ఈ మూడు మూలస్తంభాలను కేవలం ఆశయాలకే పరిమితం చేయకుండా.. వాటిని వాస్తవ రూపంలోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది"అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఎస్సీఓ సదస్సు సందర్భంగా అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. చాలాకాలం తర్వాత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ముగ్గురు నేతలు వేదికపై కరచాలనం చేసుకున్నారు. చిరునవ్వులు చిందిస్తూ కొద్దిసేపు ఆత్మీయంగా సంభాషించుకున్నారు. జిన్‌పింగ్, పుతిన్‌లతో మోదీ ఒకేసారి కరచాలనం చేశారు.

### పాక్ ప్రధాని కార్యాలయం వక్రబుద్ధి

న్యూఢిల్లీ: పాకిస్తాన్ ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) తన వక్రబుద్ధిని మరోసారి చాటుకుంది. కిర్గిజిస్తాన్‌లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధినేత పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సహా 10 దేశాల అధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలంతా కలిసి ఆనవాయితీ ప్రకారం గ్రూప్ ఫొటో దిగారు. ఈ ఫొటోలను ఆయాన దేశాల ప్రభుత్వాలు సోషల్ మీడియాలో పోస్టు చేశాయి. పాకిస్తాన్ ప్రధాని కార్యాలయం ఈ ఫొటోలో నరేంద్ర మోదీని తొలగించి, తమ అధికారిక ఖాతాలో పోస్టుచేసింది. షెహబాజ్ షరీఫ్, పుతిన్, జిన్‌పింగ్‌లతోపాటు మోదీ కనిపించకుండా జాగ్రత్తపడింది. ఇందులో పుతిన్, జిన్‌పింగ్, షెహబాజ్ షరీఫ్ కనిపిస్తున్నారు. మోదీతోపాటు మరికొందరు దేశాధినేతలు లేరు. ఎస్సీఓ సదస్సు గ్రూప్ ఫొటోలను ప్రధాని మోదీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో పాక్ ప్రధాని షరీఫ్ సహా దేశాధినేతలందరూ కనిపిస్తున్నారు. మరోవైపు పాకిస్తాన్ నీచ బుద్ధిపై భారతీయులు మండిపడ్డారు.

# వెయ్యి దాటిన నేపాల్ మృతులు

**ఖాఠ్మాండు, సెప్టెంబర్ 1**

నేపాల్ వరదల్లో మృతి చెందిన వారి సంఖ్య రోజురోజుకు భారీగా పెరుగుతోంది. వరద విధ్వంసానికి మంగళవారం నాటికి వారం రోజులైంది. మృతుల సంఖ్య 1003కి పెరగగా, గల్లంతైన వారి సంఖ్య 4,400గా గ ణాంకాల ద్వారా వెల్లడవుతుంది. మరోమా రు ఏడు జిల్లాలకు వరద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. రసువా, నువాకోట్, ధాడింగ్, గోర్ఖా, తనాహున్, నవల్పరాసి, చిత్వాన్ జిల్లాల్లోని నదుల వెంబడి ఉన్న ప్రాం తాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నా రు. మరోవైపు త్రిశూలి నది పరివాహక ప్రా ంతంలోని జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం లో చిక్కుకున్న 900మంది కార్మికులను రక్షి ంచేందుకు సహాయ బృందాలు తీవ్రంగా శ్రమిస్తుండగా, బురద భారీగా మేటలు వే యడంతో సొరంగంలోకి వెళ్లేందుకు సహాయక దళాలకు ప్రతిబంధకాలు ఎదురవుతు న్నాయి. సొరంగంలో ఆక్సిజన్ స్థాయి తగ్గిపోవడంతో కార్మికులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్య క్తం చేస్తున్నారు. ఇప్పటికే బాధితులను రక్షించేందుకు కొండ ప్రాంతంలో చిన్నపాటి పే లుడు జరిపి ఆ ప్రాంతం నుంచి ఆక్సిజన్‌ను పంపింగ్ చేస్తున్నారు. అప్పర్ త్రిశూలి ప్రాజె క్టు (ఖజూజూవతీ ఎతీఅంష్ట్రబశ్రీఆ ఎాతీశీయవమ్ష్) నుంచి వారం రోజుల్లో 250 మందిని కా పాడగా, మరో 42 మంది కార్మికుల కోసం గాలింపు కొనసాగుతుంది. మరోవైపు మృతదేహాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్లు లేకపోవ డంతో డీఎన్‌ఏ పరీక్షలు చేపట్టిన అనంతరం తాత్కాలిక ఖననాలు చేపడుతున్నారు. ఇటు టిబెట్ లోనూ 16 మంది మృతి చెందారని, 546 మంది గల్లంతయ్యారని చైనా అధికారికంగా ప్రకటిం చింది. నేపాల్ ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన విపత్తు సహాయనిధికి రూ. 363.94 కోట్లు ఆర్థిక సహాయం లభించింది. నువాకోట్‌లోని త్రిభువన్ త్రిశూలి సెకండరీ పాఠశాల నిర్మాణానికి భారత్ సహాయం చేస్తుందని రాయబారి నవీన్ శ్రీవాస్తవ్ ప్రకటించారు. వరద ఉపద్రవం ముంచుకొ స్తుండడంతో దవాడి సమయస్ఫూర్తితో వె య్యి మంది విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. సహాయక చర్యల కోసం ఐక్యరా జ్యసమితి (యూఎన్‌వో) బృందాలు కూడా నేపాల్‌కు చేరుకు న్నాయి. 22వేల మంది పిల్ల ల్లో 2,600మందికి చికిత్స అవసరమని, వే లాది మంది గర్భిణులకు పోషకాహార సహా యం అవసమమని ప్రకటించింది. వరదల తో కలరా, మలేరియా, టైఫాయిడ్ వ్యాధు లు సంభవించే ప్రమాదం ఉందని, 19 పాఠశాలలు పూర్తిగా దెబ్బతినగా, వందమంది పి ల్లల తల్లిదండ్రుల ఆచూకీ లభించడం లేదని పేర్కొంది. నువాకోట్‌లోని ఓ భవనంలో 23 మంది మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో లభ్యమయ్యా యి. తప్పిపోయిన కు టుంబ సభ్యుల జాడ కోసం వెతుకుతున్న వేలాది మంది ప్రజలతో ఆసుప త్రులు, ప్రభుత్వ కార్యాలయాలు కిక్కిరిసిపోయాయి.



# తెలంగాణకు తుమ్మిడిహెట్టి ప్రాణహితం

(మొదటి పేజీ తరువాయి)

ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీ రమేశ్‌బాబు, సీఈ విజయ్‌లతోపాటు అంతర్రాష్ట్ర విభాగ అధికారులు హాజరయ్యారు. మహారాష్ట్ర తరఫున సీఈ సోనాలి చావ్‌డేతో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంజనీర్లు గోదావరి అవార్డు మొదలు, నీటి లభ్యత, కేటాయింపులు, హక్కులు, తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి గతంలో చేసిన ప్రతిపాదనలు, మహారాష్ట్రతో ఒప్పందాలు, ప్రస్తుతం బరాజ్ నిర్మాణ అవసరం, ముంపు సమస్యలు, వాటికి అందించే పరిహారం వంటి అంశాలపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

### పునరావాస, పరిహార పూర్తి బాధ్యత మాదే..

తుమ్మిడిహెట్టి బరాజ్‌ను 152 మీటర్ల ఎఫ్‌ఆర్‌ఎల్ (ఫుల్ రిజర్వాయర్ లెవల్)తో నిర్మించి, 160 టీఎంసీల నీటిని మళ్లించడం ద్వారా 16.40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేలా ప్రాజెక్టును డిజైన్ చేశామని, అయితే రాష్ట్రాల మధ్య కుదరని ఏకాభిప్రాయంతో దీనిని 148 మీటర్లకు తగ్గిస్తూ గత ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు జరిగిన విషయాన్ని ఇంజనీర్లు ప్రస్తావించారు. అయితే 148 మీటర్లతో ప్రస్తుతం బరాజ్ నిర్మిస్తే తమ అవసరాలకు ఆ నీరు ఏమాత్రం సరిపోదని, 80 నుంచి 100 టీఎంసీల నీటి అవసరాలు ఉన్న దృష్ట్యా 152 మీటర్లకు బరాజ్‌ను నిర్మించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే మహారాష్ట్రలో ముంపు 5,247 హెక్టార్లు మాత్రమేనని, ఇందులో నదీగర్భంలోనే ముంపు ఎక్కువగా ఉందని, వ్యవసాయ్యాధారిత భూమి 2వేల హెక్టార్లు కంటే తక్కువనే ఉంటుందని వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి పరిహారాన్ని మహారాష్ట్ర కోరిన మేరకు నిర్వాసితులకు అందిస్తామని వివరించా రు. బరాజ్ సాధారణ నిర్వహణ సమయంలో నీటిముంపునకు గురయ్యే భూమిని, బరాజ్ వల్ల ఏర్పడే ముంపు ప్రభావాలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ ప్రభు త్వం భూమిని సేకరిస్తుందని, అవసరమైతే ప్రభావిత ప్రాంతాలను రక్షించేం దుకు ఫ్లడ్ బ్యాంకులు నిర్మిస్తామని వెల్లడించింది. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్రకు నీటి హక్కులకు ఎలాంటి విఘాతం కలగదని తెలిపింది.

రాష్ట్ర అభిప్రాయాలను విన్న మహారాష్ట్ర ఇంజనీర్లు.. తెలంగాణ నుంచి పలు అంశాలపై అదనపు సమాచారం కోరినట్టు తెలిసింది. బరాజ్ నిర్మాణ ప్రాంతంలో నీటి లభ్యత, 152 ఎఫ్‌ఆర్‌ఎల్‌తో మహారాష్ట్ర ప్రాంతంలో ఉండే ముప్పు, దీనిపై సీడబ్ల్యూపీఆర్‌ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) గతంలో ఇచ్చిన నివేదికలు, రెండు రాష్ట్రాల అధికారులతో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర బోర్డుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను తమకు అందించాలని కోరారు. ఇవన్నీ సమర్పిస్తే మూడు వారాల్లో మరోమారు భేటీ అవుదామని నిర్ణయించినట్టు తెలిసింది. భేటీ అనంతరం మహారాష్ట్ర కోరిన వివరాలు, రాష్ట్ర ప్రజెంటేషన్ వివరాలను తెలంగాణ ఇంజనీర్లు ఢిల్లీలోనే ఉన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వివరించారు.

# వెయ్యి రోజులు.. వెయ్యి తిప్పలు

- వెయ్యి రోజుల పాలనపై మహేశ్వర్ రెడ్డి చార్జ్‌షీట్
- అరెస్టులను ఖండించిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు

వర్షిత్ రెడ్డిని పరామర్శిం చేందుకు వెళ్లకుండా మంగళవారం ఆయనను పోలీసులు తార్నాకలో గృహ నిర్బంధం చేసి, అనంతరం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్ వద్ద రాంచందర్‌రావు మీడి యాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన నడుస్తోం దని, మహబూబ్‌నగర్‌లో కాలేజీ విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, పాలిటెక్నిక్ విద్యార్థులను అడ్డుకున్నారని, బీజేపీ నేతలను హౌస్ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అక్ర మ కేసులు, అరెస్టులకు భయపడబోమని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై 'ప్రజా పోరాటం' సాగిస్తామని పేర్కొన్నారు. కాగా బీజేపీ కార్యాలయం, బీజేపీ నాయకులపై కాంగ్రెస్ దాడుల నేపథ్యంలో రాంచందర్‌రావుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'సడక్ సే సదన్ తక్' కాంగ్రెస్‌పై పోరాటాలను కొనసాగించాలని ఆయన భరోసా ఇచ్చారు.

'వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో 'వెయ్యి అబద్ధాలు మోసాలు' తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం.. కేవలం కుంభకోణాలు, అవినీతి పాలన మాత్రమే కొనసాగుతుంది' అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ చార్జ్‌షీట్ విడుదల చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెం టీల హామీలను సీఎం రేవంత్ విస్మరించారని విమర్శిం చారు. అనంతరం నల్లగొండకు వెళ్లకుండా మహేశ్వర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి మలక్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ నేతల అరెస్టులు అప్రజాస్వామికమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన బీజేపీ నాయకులను పరామర్శించేందుకు నల్లగొండకు వెళ్లకుండా రాష్ట్ర అధ్యక్షు డు రాంచందర్‌రావు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను హౌజ్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. పోలీసులను అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, తెలంగాణలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అప్రజాస్వామిక, నియంతృత్వ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

దాడులు చేసే వారిని కాపాడుతూ పరామర్శకు వెళ్లే వారిని అరెస్ట్ చేయడమేంది? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిని ధ్వంసం చేసిన వాళ్లపై చర్యలేవని నిలదీశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలను రిమాండ్ ఎందుకు చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

రాంచందర్‌రావు అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. బాధితులకు సంఘీభావం తెలపడానికి వెళ్లడం కూడా నేరమా? అని ప్రశ్నించారు. ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.

నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. మంగళవారం డీజీపీ కార్యాలయానికి బీజేపీ నాయకులతో కలిసి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ రాష్ట్ర చీఫ్, నేతల అరెస్టును ఆయన ఖండించారు.



# ఉక్రెయిన్‌పై రష్యా దాడిలో భారతీయుడి మృతి

(మొదటి పేజీ తరువాయి)

పొందుతున్న గణేశ్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కీవ్‌లోని భారత ఎంబసీ తెలిపింది. సోమవారం సాయంత్రం నుంచి గైడెడ్ ఏరియల్ బాంబులు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాదాపు ఏడు గంటలపాటు రష్యా దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో మొత్తం 12 మంది చనిపోగా. ముగ్గురు చిన్నారులు సహా 20 మంది గాయపడ్డారు. దాడులతో పలు నగరాల్లోని నివాస భవనాలు, మౌలిక వనరులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థలు దెబ్బతినడంతో తీర ప్రాంత ఒడెసా నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని వేలాది గృహస్తులు చీకట్లలోనే గడపాల్సి వచ్చింది. రాజధాని కీవ్‌లోని రైల్వే డిపోపై జరిగిన దాడిలో ఒక భారతీయుడు చనిపోగా, మరొకరు గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ధ్రువీకరించారు. భారతీయుడి మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉక్రెయిన్‌లోని భారత ఎంబసీ తెలిపింది. అతడు పనిచేసే కంపెనీ ఉక్రజలిజ్‌నిట్సియా కంపెనీతో ఉక్రెయిన్ అధికారులతో టచ్‌లో ఉన్నామని 'ఎక్స్'లో వివరించింది.

# కొండా సురేఖపై వేటు తప్పదా?

(మొదటి పేజీ తరువాయి)

సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిల గురించి పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. వీరిద్దరినీ తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

### వెనక్కి తగ్గుతారా?

ఇటీవల మంత్రి సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ముఖ్యమంత్రి.. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించాలని గట్టిగా పట్టుబట్టే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ, కొత్తవారిని మంత్రివర్గంలోకి తీసుకోవడంపై కొంత సమయం తీసుకున్నా.. సురేఖ విషయంలో మాత్రం వెనక్కి తగ్గే అవకాశాలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రి చర్చించినట్లు సమాచారం. ఒకరిద్దరు మంత్రులు, నాయకులు.. సురేఖపై చర్యలు లేకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జితో మాట్లాడినట్లు తెలిసింది. అయితే ఆమె నుంచి ఎలాంటి హామీ రాలేదని సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం సీఎం రేవంత్ రెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తే నిర్ణయంలో ఏమైనా మార్పు ఉండొచ్చేమో కానీ.. లేదంటే మాత్రం కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించే అంశాన్ని సీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. సురేఖ వ్యవహారంలో మాత్రం సీఎం తన వైఖరిలో వెనక్కి తగ్గకపోవచ్చనే అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ప్రధానిగా రాహుల్‌కే టీవీకే మద్దతు

**బెంగళూరు, సెప్టెంబర్ 1**

ప్రధాని అభ్యర్థి విషయంలో టీవీకే పార్టీ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి మద్దతు తెలియజేస్తుందని తమిళనాడు కాంగ్రెస్ శాసన సభా పక్ష నాయకురాలు తారాహై కత్బర్ట్ తెలిపారు. ఇండియా టూడే 'మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే' గురించి మంగళవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం చెప్పారు. ఇండియా కూటమి తరఫున పీఎం అభ్యర్థిని ఇప్పటికే ఎంచుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ మధ్య విభేదాలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపడేశారు. సీఎం విజ య్ ప్రధాని అవుతారనే ప్రచారం టీవీకే కా ర్యకర్తల ఉత్సాహం వల్లే జరుగుతోందని అది పార్టీ నాయకత్వం నిర్ణయాన్ని ప్రతిబింబించదన్నారు. సీఎం విజయ్ రాహుల్ గాం ధీని ప్రధాని అభ్యర్థిగా ఎంచుకున్నారని, ఆ దిశగానే ముందుకు వెళుతున్నారని తారాహై స్పష్టం చేశారు. మూడు ఆఫ్ ద నేషన్ సర్వే పై ప్రస్తుతానికి టీవీకే వ్యూహాత్మక మౌనం పాటిస్తుండగా, భారీ ఎత్తున ప్రధాని అభ్యర్థిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవై పు ఇదే అంశంపై తమిళనాడు ఎండీఎంకే నేత వైకో మీడియాతో మాట్లాడుతూ.. ప్రధా ని అభ్యర్థి విషయంలో టీవీకే మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా చూసుకోవాలని వైకో సీఎం విజయ్‌కు సూచించా రు. టీవీకే ప్రభుత్వాన్ని సీఎం విజయ్ అవినీతి రహితంగా నడిపిస్తున్నారని, ఇందులో ఎలాంటి సందేహం లేదనికొనియాడారు. ఈప్రభుత్వ పనితీరుకు వందకుగాను 80 మార్కులు ఇస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో రాహుల్‌గాంధీనే ప్రధాని అభ్యర్థి గా ఉంటారన్నారు. కావేరి నిర్వహణను కేం ద్రంలోని మోదీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రజాస్వామ్యానికి ముప్పుగా వైకో అభివర్ణించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అసెంబ్లీని స్తంభింపజేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. కొన్ని కళాశాలల్లో 5 నుంచి 10 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గతంలో సుమారు 960గా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఖ్య ఇప్పుడు దాదాపు 650కు తగ్గిందని, ఇప్పటికే 310 కళాశాలలు తగ్గిపోయాయని హరీశ్ అన్నారు. ప్రస్తుతం మూడు బడ్జెట్లు పూర్తయినా దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్ బకాయిలను తక్షణమే పూర్తిగా విడుదల చేయడంతోపాటు, ప్రతి విద్యా సంవత్సరానికి నిర్ణీత గడువులో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించే శాశ్వత విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే ఈ అంశంపై అసెంబ్లీని స్తంభింపజేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కేసీఆర్ హయాంలో అద్భుత అభివృద్ధి.. కాంగ్రెస్ పాలనలో తిరోగమనం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 1 (ప్రజా తీర్పు)**

కేసీఆర్ హయాంలో అద్భుత అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పాలనలో తిరోగమనం దిశగా సాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో టిఆర్ఎస్ వారం రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రం ఏర్పడిన ఆరు రోజుల్లోపే 120 కోట్లతో కరీంనగర్ సిటీ రేనోవేషన్ పేరుతో నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని అన్నారు. అర్హత లేకున్నా కరీంనగర్కు 'స్మార్ట్ సిటీ' హోదాను సాధించి, వందల కోట్లు వెచ్చించి నందనవనంలా తీర్చిదిద్దామన్నారు. 2023 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అలవి కాని హామీలనిచ్చి, ఏ ఒక్కటీ నెరవేర్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వ ఆదేశాల మేరకు ఈనెల 2 నుంచి 8 వరకు చేపట్టే వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి కొండూరు రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.






## అల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 1 (ప్రజా తీర్పు)**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, భజనలు, సంకీర్తనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూరారం డివిజన్‌లో లావణ్య చంద్రశేఖర్ దంపతుల నూతన గృహప్రవేశం.. హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1: ప్రజా తీర్పు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం డివిజన్ బి ర్ స్ పార్టీ నాయకురాలు లావణ్య చంద్రశేఖర్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ర్ స్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్‌లతో కలిసి ఎమ్మెల్యే నూతన గృహాన్ని సందర్శించి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం లావణ్య చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధు మోహన్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, లక్ష్మీనారాయణ, భద్రప్ప, రవితేజ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## CPS రద్దు చేసి OPS పునరుద్ధరించాలి

### కోరుట్లలో ఋఖ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన ధర్నా

**కోరుట్ల, సెప్టెంబర్ 1 (ప్రజాతీర్పు)**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కోరుట్లలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ధర్నా నిర్వహించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ గంగాధర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ గంగాధర్ మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగుల, ముఖ్యంగా ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రతకు సంబంధించిన కీలక అంశమని అన్నారు. ఉపాధ్యాయుల పెన్షన్ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సంతోష్ మాట్లాడుతూ, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలనే డిమాండ్ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లలో ఒకటని తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన పెన్షన్ హక్కుల పరిరక్షణ కోసం డిటిఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో కూడా ఉద్యమ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణ, సమన్వయంలో పాఠశాల గణిత ఉపాధ్యాయుడు జి. సంతోష్ ముఖ్యపాత్ర పోషించారు. నిరసన ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది చేతులు పైకెత్తి సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ డిమాండ్‌పై తమ ఐక్యతను, సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.




## కార్పొరేట్ శక్తులకు పట్టం కడుతుంది కేంద్ర ప్రభుత్వం

● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 1 (ప్రజా తీర్పు)**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు పట్టం కడుతుందని, ప్రజల సొమ్మును ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను 22 వేల కోట్ల రూపాయలను కార్పొరేట్ శక్తులకు మాఫీ చేసిందని, పేదలు రైతులు తీసుకున్న రుణాలను మాత్రం మాఫీ చేయడం లేదన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని, ఢిల్లీ నడిబొట్టున ఆదివాసి బిడ్డ శిరీష ను సామూహిక అత్యాచారం చేసిన వారిని శిక్షించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. కేంద్రంలో, మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మహారాష్ట్ర ప్రభుత్వంతో తుమ్మిడి హెట్టి బ్యారేజీ నిర్మాణానికి తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్ కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ తీసుకొని యంత్రాంగ ప్రక్షాళన చేయాలని అందుకోసం అవసరమైతే అనుభవజ్ఞులైన రాజకీయ విశ్లేషకులతో, రిటైర్ అధికారులతో సంప్రదింపులు జరిపి పరిపాలనలో ప్రజలకు జవాబుదారీతనంగా, పారదర్శకతగా, అవినీతికి తావు లేకుండా చేయాలని వెంకటరెడ్డి సూచించారు. ఈనెల 6 నుండి 8 వరకు కరీంనగర్ లో జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మచ్చ రమేష్, బాకం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో రేపు బీఆర్ఎస్ బిగ్ షో.. కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై జాజాల సురేందర్ సమరశంఖం!

● 6 గ్యారంటీలు.. 420 హామీలు.. 1000 రోజుల పాలనపై నిరసన । 420 అడుగుల ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన

**ఇమ్రాన్ జోహ్రా , ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డిలో భారీ నిరసనకు సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న ఉదయం 10 గంటలకు వీ=ా కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. "1000 రోజుల పాలనలో 1000 అబద్ధాలు" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది.




## కృష్ణవేణి కి గౌరవ డాక్టరేట్

● ప్రదానం చేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 1**

ఉమ్మడి జిల్లాకు చెందిన సంగీత రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ గాయకురాలు అరికొంతం కృష్ణవేణి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆమె కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్‌ను బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత కృష్ణవేణి మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తాను చేస్తున్న సంగీత సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అవార్డుల ప్రదానోత్సవంలో డా.పీ.జీ.సుదర్శన్, ప్రొ. కుంట సురేష్, ఆకుల మంజుల, మల్లం రమేష్ పాల్గొని వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత్ గౌరవ్ సమ్మాన్, గౌరవ డాక్టరేట్‌లు, గ్లోబల్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కృష్ణవేణికి కవి కొత్త అనిల్ కుమార్, కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, రుద్రమ సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు డా. చిందం సునీత, శ్రీరామోజు సంగీత తదితరులు అభినందలు తెలియజేశారు.

## ఆగస్టు నెలలో 61 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యం పూర్తి

● ఇల్లందు జీఎం కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 01**



ఏరియా జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జీఎం వి.కృష్ణయ్య తెలిపారు. ఆగస్టు 2026 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.13 లక్షల టన్నులకు గాను 1.21 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 61 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 0.70 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్సీహెచ్పీ ద్వారా 0.97 లక్షల టన్నులు, ఇల్లందు ఏరియాలో మొత్తం 1.67 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 11.61 లక్షల టన్నులకు గాను 7.55 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 65 శాతం సాధించామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్ వైజర్లు, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మైనారిటీ మహిళలకు ఆర్థికంగా అండగా ఇందిరమ్మ యోజన

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**(వినోద్, ప్రజా తీర్పు మల్కాజిగిరి మేడ్చల్) సెప్టెంబరు 1**

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్ ఎల్ ఎ అరికేపుడి గాంధీ, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజిబుద్దీన్, ఒబెదుళ్ల కొత్వాల్ మైనారిటీ ఫైనాన్స్ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మహిళలను కోటీశ్వర్లును చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనే ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం. స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ప్రభుత్వం అమలు చేసే ఈ పథకం వారిని ఆర్థికంగా బలోపేతము చేస్తుందన్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయ కుటుంబం కోసమే ఖర్చు చేస్తుంది కావున ఈ ప్రజా ప్రభుత్యము మహిళలకు పెద్ద పీట వేసింది అని తెలిపారు. ఈ పథకం క్రింద మేడ్చల్ జిల్లా లో 225 మైనారిటీ మహిళ లబ్ధిధారులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయలు చెక్కులను అందించడం జరిగింది. పారదర్శకతను నిర్ధారించడానికి ప్రభుత్వం సహాయ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరగుతుంది. తుర్క కాశి ముస్లిం వర్గానికి కుల వృత్తి కి ఉపయోగపడే అరవై వేలు విలువ చేసే జనరేటర్ ఓ టూల్ కిట్ లను 57 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేవంత్ అన్నాకా సహారా -- మిస్కినో కే లియే పథకం క్రింద మైనారిటీల జీవనోపాధి కి అవసరమైన లక్ష రూపాయలు విలువ చేసే మోపెడ్ లను. స్వయం ఉపాది క్రింద మహిళలకు కుట్టు మెషిన్ లను అందించడం జరుగుతుంది. మత, సామాజిక, మౌలిక సదుపాయాల కోసము ఆర్థిక సహాయం, విదేశాలలో ఉన్నత విద్యని అభ్యసించడానికి ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరగుతుందన్నారు. ఈ ప్రజా ప్రభుత్వము 1000 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వంగా ఉంది అని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను చిత్తశుద్ధి తో అమలు చేస్తూన్నది. గృహజ్యోతి క్రింద 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలఅందరికి ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా క్యూర్ పరిధి లో ఇందిరమ్మ టవర్స్ నిర్మానించడం జరగుతుంది. విధ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది. అర్హులైన ప్రతి ఒకరికి నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ లను జారీ చేసి అందరికి సన్న బియ్యం అందచేస్తుంది. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చవ్యవసాయ పని ముట్లు, రైతు భరోసా, రైతు భీమా పథకాల అమలులో రాష్ట్రము సింహాబాగంలో నిలిచిందన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రీ తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కుల పంపిణీ , జనరేటర్ ఓ టూల్ కిట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రశీథాలయ ఛైర్మన్ , అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్, ఆర్టీఎ సభ్యుడు, మున్సిపల్ చైర్ పర్సన్స్,టీజీ ఎల్ డి ఏ ఛైర్మన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ , ప్రజాప్రతినిదులు , లబ్దిదారులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతిగా వెయ్యి రోజుల పాలన

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 1.**



జిల్లా పార్టీ కార్యాలయం లోమంగళవారం వెయ్యి రోజుల ప్రజాపాలన సంబరాలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య గారి ఆధ్వర్యంలో వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . మాట్లాడుతూ.... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ, సంక్షేమాన్ని విస్తరిస్తూ, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అన్నారు. రైతులకు భరోసా,మహిళలకు సాధికారత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు,సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ప్రపంచస్థాయి మౌలిక వసతుల నిర్మాణం, భారీ పెట్టుబడులకు ప్రోత్సాహం,భవిష్యత్తు తెలంగాణకు బలమైన పునాది వేస్తూ సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు, ప్రజల ఆకాంక్షలను నిరంతరం నెరవేర్చడానికి 1000 రోజుల ప్రజాపాలన రాష్ట్ర ప్రగతిలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.. సన్నబియ్యం,విద్యార్థులకు డైట్ ఛార్జీల పెంపు,21వేల కోట్ల రుణమాఫీ,ఉచిత బస్సు,9రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా,38వేల కోట్ల కాళేశ్వర ప్రాజెక్ట్ వడ్డీ చెల్లింపు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,తెలంగాణ మోడల్ స్కూల్,విద్య,వైద్యం, ఏ టి సి సెంటర్ లు,ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత కరెంట్, ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది . గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నూతన సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అప్పుల మయంగా గత ప్రభుత్వం మార్చినా వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. వెంటిలేటర్ పై ఉన్న కాంగ్రెస్ పార్టీ కి ఆక్సిజన్ లా రేవంత్ రెడ్డి పార్టీ నీ అధికారం లోకి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి.. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి గారి సారథ్యం లో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కీ నిరంతరం కృషి చేస్తా అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం తథ్యం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరింది. సీనియర్ నాయకులు పనిగట్టుకొని విమర్శించినా చంద్రబాబు, కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం గా అయ్యారని రేవంత్ రెడ్డి కూడా అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ చైర్మెన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,ఆత్మ చైర్మెన్ కాటిపెళ్లి గంగారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ ,అడువాల జ్యోతి లక్ష్మణ్ , సెల్ చాంద్ పాషా,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ ,ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ సురేందర్ నాయక్, మాజీ ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి , పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, బాల ముకుందం ,సీనియర్ నాయకులు గట్టు సతీష్, తాటిపర్తి శరత్ రెడ్డి,డీలర్ రవి,జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కార్యవర్గ సభ్యులు,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య

- గుల్లకోట సర్పంచ్ డా. గొల్లపల్లి మల్లేశం గౌడ్
- విద్యార్థులకు స్కూల్ షూస్ ల పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 01:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్కూల్ షూ ( బూట్లు)ల ను గ్రామ సర్పంచ్ డా.గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే న్యాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ స్కూల్ ల లో చదవాలంటే లక్షల్లో ఫీజులతో పాటు పుస్తకాలకు,స్కూల్ బస్సు చార్జీ, యూనిఫామ్ లకు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పుస్తకాలు, యూనిఫామ్ లు అన్ని ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్, ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్ అరిగెల జయ-రవి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ పోడేటి భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో సెప్టెంబర్ 2 నుంచి 18 వరకు డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడా పోటీలు

- జీఎం వి కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 01**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో 2026-27 సంవత్సరానికి గాను డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడా పోటీలను సెప్టెంబర్ 2 నుండి 18 వరకు వివిధ తేదీలలో నిర్వహించనున్నట్లు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య తెలిపారు. సెప్టెంబర్ 2న కబడ్డీ మరియు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియం 24 ఏరియాలో, సెప్టెంబర్ 4న బాడి బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు సీఈఆర్ క్లబ్ జేకే కాలనీలో, అదే రోజు షటిల్, టేబుల్ టెన్నిస్ పోటీలు వైసీఓఏ క్లబ్ లో, సెప్టెంబర్ 5న హాకీ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో, సెప్టెంబర్ 7న బాస్కెట్ బాల్ పోటీలు బ్లాక్ డైమండ్ స్టేడియం జేకే కాలనీలో, సెప్టెంబర్ 9న లాన్ టెన్నిస్ మరియు స్విమ్మింగ్ పోటీలు వైసీఓఏ క్లబ్ లో, సెప్టెంబర్ 10న వాలీబాల్ పోటీలు సీఈఆర్ క్లబ్ లో, సెప్టెంబర్ 11న కల్చరల్, క్యారమ్, చెస్ పోటీలు సీఈఆర్ క్లబ్ లో, సెప్టెంబర్ 12న ఫుట్ బాల్ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీలలో క్రికెట్ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో, సెప్టెంబర్ 18న అథ్లెటిక్స్ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ క్రీడలు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.

## నార్కోటిక్ డాగ్ టీంతో బెల్లంపల్లి టూ టౌన్ పరిధిలో సోదాలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 1**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పరిధిలో కాల్ టెక్స్ , రైల్వే స్టేషన్ ఏరియా లలో మాదకద్రవ్యాల రవాణా మరియు వినియోగ నిరోధక కార్యక్రమంలో భాగంగా, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై సిహెచ్ తిరుపతి మరియు సిబ్బంది నార్కోటిక్ డాగ్ టీమ్‌తో కలిసి రైల్వే స్టేషన్, బస్ స్టాప్, దుకాణాలు, హోటళ్లు, పాన్ షాపులు , సినిమా థియేటర్లు సోదాలు నిర్వహించడం జరిగిందని టూ టౌన్ ఎస్ఐ సిహెచ్ తిరుపతి తెలిపారు.



## ఓటర్ల విచారణ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రామడుగు, సెప్టెంబర్ 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అనంతరం అన్‌మ్యాపింగ్, అనామలీస్ గా గుర్తించిన ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై చేపడుతున్న విచారణ కార్యక్రమాన్ని కరీంనగర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్వని తానాజీ వాకడే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామడుగు మండలంలోని తిర్మలాపూర్, చిప్పకుర్తి గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఓటర్ల విచారణ కేంద్రాలను ఆమె పరిశీలించి, కార్యక్రమం నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామడుగు తహసీల్దార్ దాసరి రాజమల్లు, నాయబ్ తహసీల్దార్ ఎం.అరుణ్‌కుమార్, గిర్దావర్, సంబంధిత గ్రామాల గ్రామ పాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఓటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎన్నారై తోట సత్యం అండ

**రామడుగు, సెప్టెంబర్ 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న బొజ్జ గంగమ్మ కుటుంబానికి అమెరికాలో ఉంటున్న ఎన్నారై తోట సత్యం అండగా నిలిచారు. రామడుగు గ్రామానికి చెందిన గంగమ్మ భర్త బొజ్జ సుమన్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న తోట సత్యం కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ప్రతి నెల రూ.2 వేల విలువైన కిరాణా సామగ్రిని అందజేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్‌ల ద్వారా గంగమ్మ కుటుంబానికి కిరాణా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా గంగమ్మ కుటుంబ సభ్యులు తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎన్నారై తోట సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక విగ్రహ ప్రతిష్ఠ ప్రశాంతంగా జరగాలి: ఎస్ఐ కే. కళ్యాణి

**(సుజాతనగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా తీర్పు) సెప్టెంబర్ 1**




సుజాతనగర్ మండలంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని సుజాతనగర్ ఎస్ఐ కే. కళ్యాణి గణేష్ కమిటీ నిర్వాహకులకు సూచించారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ కోసం పందిర్లు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా పందిర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. భక్తులు, ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠకు ముందుగానే అవసరమైన పోలీసు అనుమతులు తీసుకోవాలని, పందిర్ల ఏర్పాటుకు అగ్నిమాపక శాఖకు సంబంధించిన అనుమతులు పొందాలని ఎస్ఐ కే. కళ్యాణి సూచించారు. మైక్ వినియోగానికి కూడా సంబంధిత అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మైకులను నిర్ణయించిన సమయాల్లో మాత్రమే వినియోగించాలని, అనుమతించిన సమయాలను దాటి మైకులు పెట్టవద్దని సూచించారు. మైకుల్లో పెద్ద పెద్ద శబ్దాలు పెట్టి ప్రజలకు, వృద్ధులకు, పిల్లలకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. శబ్ద కాలుష్య నిబంధనలను పాటిస్తూ మైకుల శబ్దం పరిధిలోనే ఉండేలా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లలో జాగ్రత్తలు పాటించి విద్యుత్ ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలకు తావులేకుండా చూడాలని తెలిపారు. గణేష్ కమిటీ నిర్వాహకులు కమిటీని ఏర్పాటు చేసుకుని సభ్యులకు బాధ్యతలు అప్పగించుకోవాలని, విగ్రహ ప్రతిష్ఠ సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్రమశిక్షణ పాటించేలా చూడాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులే బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ కే. కళ్యాణి తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ శాఖ సూచనలు, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్ఐ కే. కళ్యాణి గణేష్ కమిటీ నిర్వాహకులను కోరారు.

# ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నియామకాలు, పదోన్నతుల్లో తప్పనిసరిగా అమలు చేయాలి
- ఎస్సీ ప్రాంతాలకు 15 శాతం, ఎస్టీ ప్రాంతాలకు 10 శాతం నిధుల కేటాయింపు
- అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ, ఎస్టీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 1**

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లతతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు, అంతర్ కుల వివాహ ప్రోత్సాహకాలు, పీఎం అజయ్ పథకం, అట్రాసిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, మున్సిపల్ కార్మికులకు బీమా, 2బీహెచ్‌కే ఇళ్లు, పీఎం విశ్వకర్మ, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు, ఎస్సీ, ఎస్టీ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్, కులాంతర వివాహ ప్రోత్సాహక పథకాలకు సంబంధించిన పెండింగ్ నిధులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఎంత పరిహారం అందించారు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు అనే వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలు సమర్పించాలి

ఎస్.డీ.ఎఫ్., సీ.డీ.పీ., ఎం.పీ. ల్యాడ్స్ నిధులు మంజూరు చేసే సమయంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ప్రాంతాల




అభివృద్ధికి 15 శాతం, ఎస్టీ ప్రాంతాల అభివృద్ధికి 10 శాతం నిధులు కేటాయించేలా చూడాలని తెలిపారు. కేటాయించిన నిధులతో పనులు సక్రమంగా చేపట్టకపోతే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సుమారు రూ.2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మంచి రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ నిధులతో చేపట్టాల్సిన పనులకు అవసరమైన అంచనాలను ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ఈఈలు సిద్ధం చేసి సమర్పించాలని, నిధులను సక్రమంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని సూచించారు.

### నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్లు తప్పనిసరి

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల సమయంలో కూడా రిజర్వేషన్ రోస్టర్‌ను తప్పనిసరిగా పాటించాలని కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. పదోన్నతుల్లో కూడా రోస్టర్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మూడు పట్టణ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల్లో పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉన్నందున వారికి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో రూ.30 లక్షల బీమా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు కూడా ఎస్.బి. ఐ. బ్యాంక్ ద్వారా బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలే లక్ష్యం

అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

### అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీకి పాల్పడే వారికి చట్టంపై భయం కలిగేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ అన్నారు. అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు, విచారణను సమర్థవంతంగా నిర్వహించి శిక్షల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, తహసీల్దార్లు, ఎస్ఐలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కేంద్ర ప్రదేశాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.

### అట్రాసిటీ బాధితులకు 2బీహెచ్‌కే ఇళ్లు

ఎస్సీ, ఎస్టీ హత్య, అత్యాచార కేసుల్లో బాధిత కుటుంబాలకు 2బీహెచ్‌కే ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ సూచించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఈ విధానం అమలు చేస్తున్నామని, దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ తరహా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పీఎం అజయ్ పథకం కింద 144 యూనిట్లు గ్రౌండింగ్ కాగా, మరో 30 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు ప్రాధాన్యతతో తీసుకొని, పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, ఆర్డీవోలు, డిఎస్పీలు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

### ప్లాస్టిక్ వద్దు.. మొక్కలే ముద్దు

**సూరారం, సెప్టెంబర్ 1, ప్రజా తీర్పు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ప్రాంతానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ "ప్లాస్టిక్ వద్దు.. మొక్కలే ముద్దు" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.జన్మదిన వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తూ ప్రజలకు చేతి సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ఇకపై ప్రతి ఒక్కరూ చేతి సంచులను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ సంచులను వినియోగించబోమని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రజలతో ప్రమాణం చేయించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణపై మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కోలా రవీందర్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండవ నేత్రదానం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 1**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టంలోని బజార్ ఏరియా 29వ వార్డు నివాసులు బొల్లోజు శ్రీనివాస్, నాన్న 80,సం, బొల్లోజు చంద్రమౌళి చనిపోయినారు తేదీ 31-8-2026 తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో సంప్రదించి వారెంతో దుఃఖంలో ఉన్నప్పటికీ కీర్తిశేషులు బొల్లోజు చంద్రమౌళి, నేత్రదానం చేయటానికి వారి కుమారుడు ఒప్పుకోవడం ఎంతో గొప్ప విషయం నాన్నగారి కండ్లు ఇంకొకరికి ఉపయోగ పడతాయి అంటే మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు ఇలాగే గొప్ప మనసుతో అందరూ కూడా నేత్రదానం చేయాలి ఇంకొకరికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు పలువురు తెలిపినారు. కార్యక్రమంలో పాల్గొన్న టెక్నీషియన్ శ్రీ ప్రదీప్, తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్, కజ్జం రమేష్, గెల్లి జయరాం యాదవ్, కారంపూడి శ్రీనివాసరాజు, శివకుమార్, లింగాల రాజేశం, నాగుల లింగయ్య భీముని కనకయ్యగౌడ్, మహమ్మద్ సర్వర్, గౌమాత సురేష్ బాబు, డోలి సుకుమార్, రామోజీ లక్ష్మణ్ చారి, ఏనుగు నరేష్, పాంచాలపు శ్రీనివాస్, గురు స్వామి, బొల్లోజు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### పెండెం గణేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్

**కోరుట్ల సెప్టెంబర్ 01 (ప్రజాతీర్పు)**



నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పగటిపూటే బీజేపీ రాష్ట్ర కార్యాలయ గేటుకు నల్లరంగు వేస్తూ, గౌరవ ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు ప్రేక్షకుల్లా చూస్తుండటం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతుండటంతో, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని అన్నారు.బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ హెచ్చరించారు.



## ఘూశకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**(వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్) సెప్టెంబర్ 01**

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘూశకుర్తి గ్రామంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరం ద్వారా గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు, ఆరోగ్య సంబంధిత సేవలు అందించారు. కంభం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో కంటి పరీక్షల సేవలతో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు లబ్ధి పొందారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు ను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే, శిబిర నిర్వహణలో తమ విలువైన సహకారం, మద్దతు అందించినందుకు వార్డు సభ్యులు వి రాజశేఖర్ బిపి పరీక్షలు నిర్వహించిన ఆర్ఎంపి ఆంజనేయులు సన్మానించారు.కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ మెతుకు కె చైతన్య ఐత సూరజ్ కోల అన్నారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 1**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు తాండూర్ మండలంతో పాటు బెల్లంపల్లి నియోజకవర్గంలో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలపై ఎలుక రామచందర్ నివాసంలో వివిధ గ్రామాల ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. అయితే ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, పేదలు, కార్మికులు, కౌలు రైతులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీల పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'హామీ ఏమిటి? అమలు ఎంత? బాకీ ఎంత?' అనే అంశాలను ప్రజల ముందుంచాలని సూచించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' ప్రదర్శనను విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు పర్యటించి కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రజలకు గుర్తు చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని దుర్గం చిన్నయ్య అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై వినూత్న రీతిలో నిరసనలు చేపట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా కూడా వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి, ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం లెక్క చెప్పాల్సిందేనని, హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దుర్గం చిన్నయ్య అన్నారు. హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తాండూర్ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, మాజీ ఎంపీపీ మాసాడి శ్రీరాములు, పూసల ప్రణయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పేరక రాజన్న, శంకర్, పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం గౌడ్, ఎలుక రామచందర్, నిరంజన్, మద్దిబోయిన అర్జున్, గట్టు సంతోష్, బోడ సతీష్, బాబు ఖాన్, జాడి పోశం, లక్ష్మీ నారాయణ, గంగారం ,హబీబ్ పాషా ,సూర్యకిరణ్, సారయ్య, రాకేష్, ప్రశాంత్‌తో పాటు తాండూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవేట్ హాస్పటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 1**



మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సోమవారం మంచిర్యాల పట్టణంలోని నాలుగు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈరోజు సిటీ న్యూరో శ్రీహర హాస్పిటల్, ఆదిత్య హాస్పిటల్ సచిన్ హాస్పిటల్ లను ఆకస్మికంగా సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించినారు అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు పంపించిన వైద్య బిల్లులను పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా వైద్యాధిక శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం గా అన్ని ఆస్పత్రులు నమోదు చేసుకోవాలని అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో ఈ క్రింది వివరాలను ఉంచుకోవాలని ఆదేశించినారు వైద్యుల వివరములను స్పెషలిస్ట్ వైద్యులు వారి వివరములను గోడ పై అతికించాలి. వైద్య సేవలకు తీసుకుంటున్న చార్జీల వివరములను ప్రతి ఆసుపత్రిలో అతికించి పెట్టాలి రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి ముఖ్యంగా కూర్చుండడానికి చైర్లు త్రాగడానికి నీరు వీల్ చైర్లు స్ట్రక్చర్లు అందుబాటులో ఉంచుకోవాలి రోగి వచ్చినప్పుడు సాయా సిబ్బంది తీసుకుని వెళ్లాలి రోగికి అందిస్తున్న వైద్య సేవల గురించి కౌన్సిలింగ్ చేయాలి ముఖ్యంగా ప్రతి ఆసుపత్రిలో బయో వేస్టేజ్ మరియు ఫైర్ సర్వీసెస్ అందుబాటులో ఉంచుకోవాలి. ఫైర్ సేఫ్టీ మేజర్ సర్టిఫికెట్లను బయో వేస్ట్ సర్టిఫికెట్లను అందుబాటులో ఉంచాలి. ప్రతి ఆసుపత్రి లీస్ట్ పేపర్లను మరియు ట్రేడ్ లైసెన్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది వివరములను లేబర్ కమిషనర్ కు తెలియజేయాలి. అదేవిధంగా ఆసుపత్రికి వచ్చే కన్సల్టెంట్ ప్రత్యేక వైద్య నిపుణుల వివరములను వారి ఇచ్చే వైద్య సేవలను తెలియజేస్తూ బ్యానర్లు పెట్టాలి రోగితో సమన్వయంగా ఉంటూ వైద్య సేవలను అందించాలి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డెంగ్యూ జ్వరాలపైన రోగులను భయభ్రాంతులకు తావివ్వకుండా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం గా ప్రతి ఆసుపత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలి జిల్లాలోని ఆయుర్వేద యునాని హోమియోపతి సిద్ధ అల్లోపతి డెంటల్ దయాగ్నొస్టిక్ కేంద్రాలు ల్యాబ్లు కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కింద పని చేయాలి. ఎలాంటి పొరపాట్లు చేయరాదు ఈ నాలుగు ప్రైవేట్ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసినారు

ఈ కార్యక్రమంలో ఆయా వైద్యులు డాక్టర్ అబ్బూరి శ్రీనివాస్,డాక్టర్ గంప మల్లేష్,డాక్టర్ ప్రతాప్ గౌడ్, డాక్టర్ వినోద్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,పాల్గొన్నారు



## ప్రమాద బాధితుడి వైద్యానికి పాఠశాల సిబ్బంది ఆర్థిక సాయం

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 01**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సాయికుమార్‌కు జడ్పీఎస్ఎస్ బోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మానవతా దృక్పథంతో రూ.8,200 ఆర్థిక సాయం అందించారు. సాయికుమార్ తల్లి మొక్కటి భూలక్ష్మి బోడు జడ్పీఎస్ఎస్ లో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్నారు. గత నెలలో సాయికుమార్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడటంతో వైద్య ఖర్చులు కుటుంబానికి భారంగా మారాయి. విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు అజ్మీరా జగన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది తమ వంతు సహాయంగా రూ.8,200లను భూలక్ష్మికి అందజేశారు. సాయికుమార్ త్వరగా కోలుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆకాంక్షించారు.

## తాండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)సెప్టెంబర్ 1**



మంచిర్యాల జిల్లా తాండూరు మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకుల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్పంచుల సమావేశంలో తాండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య సమక్షంలో తాండూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు ఏకాభిప్రాయంతో ఆకుల వెంకటేష్‌ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి సర్పంచులకు అండగా నిలుస్తానని, సర్పంచులు--అధికారుల మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్యతో పాటు తాండూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి




- సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించిన ఉద్యోగులు
- హక్కుల కోసం మరోసారి ఉద్యమానికి సిద్ధం: ఉద్యోగుల జేఏసీ

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు కరీంనగర్) సెప్టెంబర్ 1**

భద్రత, భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. "పెన్షన్ బిక్ష కాదు.. దయాదాక్షిణ్యం కాదు.. ఎక్స్‌గ్రేషియా కాదు.. అది ఉద్యోగి హక్కు" అని స్పష్టం చేశారు. ఉద్యోగి పదవీ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడంలో పెన్షన్ కీలకమని పేర్కొన్నారు. 2004కు ముందు ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి ప్రభుత్వ భరోసాతో పెన్షన్ అందుతుండగా, 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారి భవిష్యత్తును మార్కెట్ పరిస్థితులకు అనుసంధానం చేయడం సామాజిక న్యాయానికి విరుద్ధమని విమర్శించారు. ఉద్యోగుల భవిష్యత్తును షేర్ మార్కెట్ హెచ్చుతగ్గులకు వదిలేయడం సరైన విధానం కాదన్నారు. పీఎఫ్ఆర్డీఏ చట్టంలో అవసరమైన సవరణలు చేసి, 2004 తర్వాత ప్రభుత్వ సేవలో చేరిన ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగుల నుంచి సేకరించిన కాంట్రిబ్యూషన్లపై ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేలా జీపీఎఫ్ ఖాతాల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ నాయకత్వం పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. "మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు.. ఉద్యమాలు మాకు కొత్త కాదు" అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించార ని, తమ హక్కుల కోసం అవసరమైతే మరోసారి ఐక్యంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ మడిపల్లి కాళీచరణ్ గౌడ్, ఖాజూరాజుఖ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, ఎడ్ల అరవింద్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు కేశవరెడ్డి, ఎలదాసరి లింగయ్య, మోసం అంజయ్య, జాలి మహేందర్ రెడ్డి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి సుమంత్ రావు, రామస్వామి శంకర్, మహిళా చైర్మన్ శారద, సునీత, సరిత, హరిప్రియ, సూర్య, సుమలత, సుస్మిత, వైద్యుల రాజిరెడ్డి, తుముల తిరుపతి, రోహిత్, నాగరాజు, జాడ కమలాకర్, నీసార్ అహ్మద్, కరుణాకర్, అజ్గర్ అలీ, లవ కుమార్, గుండ రాజేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థులకు ఉద్బోధించిన నౌకాదళ కమోడోర్లు జితేంద్రన్, బి.ఆర్. రాజు



**పటాన్ చేరు సెప్టెంబరు 1 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

నాయకత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ, అప్పగించిన పనిని పూర్తిచేయడానికి ఒక నాయకుడు ఎల్లప్పుడూ ముందుండా లని కమోడోర్ ఎం. జితేంద్రన్ వీఎస్ఎం అన్నారు. భారతదేశ స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, మరో కమోడోర్ బి.ఆర్. రాజుతో కలిసి మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. 'భారత నావికాదళం: నాయకత్వం, ఇంజనీరింగ్, జీవితకాల అభ్యాసం' అనే అంశంపై వారు ప్రసంగించారు. వెంచర్ డెవలప్ మెంట్ సెల్ (వీడీసీ), ఈ-క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జితేంద్రన్ మాట్లాడుతూ, కొచ్చిన్ షిప్ యార్డులో ఒక ప్రతిష్టాత్మకమైన దార్శనికతను వాస్తవ రూపంలోకి మార్చిన తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. విక్రాంత్ అధికారికంగా సేవలోకి ప్రవేశించడానికి ముందే ఆయన పదవీ విరమణ చేసినప్పటికీ, చైర్మన్ గా తన పదవీ కాలంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక అంశాలను పర్యవేక్షించారు. ఈ విమాన వాహక నౌకలో దాదాపు ఐదు వేల మంది సిబ్బంది శిక్షణ పొందారని ఆయన వెల్లడించారు. ఒక ఆధునిక విమాన వాహక నౌకను నిర్మించడంలో ఉండే సంక్లిష్టతలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఐదు మిలియన్లకు పైగా భాగాలను ఒకచోట చేర్చడంలో ఇమిడి ఉన్న క్లిష్టమైన ఇంజనీరింగ్, సేకరణ, అసెంబ్లీ ప్రక్రియలను కమోడోర్ జితేంద్రన్ విపులంగా తెలియజేశారు. నిర్మాణ ప్రక్రియ సమయంలో అసలు నౌకలోకి ప్రవేశంపై కఠినమైన నియంత్రణలను పాటిస్తూనే, సరఫరాదారులకు డిజైన్లను తెలియజేయడానికి త్రీడి నమూనాలను ఎలా ఉపయోగించారో వివరించారు. విద్యార్థులు, అధ్యాపకుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, వర్ధమాన ఇంజనీర్లు క్షుణ్ణమైన విశ్లేషణ, వినూత్న ఆలోచనల ద్వారా ఆచరణాత్మక ఇంజనీరింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. అంతే కాకుండా, విద్యార్థులు తమ ఇంజనీరింగ్ సామర్థ్యాలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్ (డీఎస్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సాధనాలుగా స్వీకరించాలన్నారు కమోడోర్ బి.ఆర్. రాజు, తన విశిష్ట నావికాదళ వృత్తి, 1965 ఇండో-పాకిస్తాన్ యుద్ధ సమయంలోని అనుభవాల నుంచి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. సముద్రంలో తన సేవను గుర్తుచేసుకుంటూ, కరాచీ సమీపంలో పాకిస్తాన్ నావికాదళ కదలికలను నిశితంగా గమనిస్తూ దాదాపు 20 రోజుల పాటు నీటి అడుగున గడిపిన సవాలుతో కూడిన అనుభవాన్ని తెలియజేశారు. జలాంతర్గామి కార్యకలాపాల యొక్క కఠినమైన స్వభావాన్ని విడమరచి చెప్పారు. ఎక్కువ కాలం నీటి అడుగున ఉండటానికి అసాధారణమైన ఓర్పు, క్రమశిక్షణ, సంసిద్ధత అవసరమని స్పష్టీకరించారు నాయకత్వం, ఇంజనీరింగ్ నైపుణ్యం, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఇద్దరు విశిష్ట నావికాదళ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునేందుకు, ఈ ముఖాముఖి కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులకు ఒక అరుదైన అవకాశాన్ని కల్పించింది. వారి ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇవ్వడంతో, ఈ కార్యక్రమం అత్యంత సమాచార భరితంగా, ఆసక్తికరంగా సాగింది స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫకృద్దీన్ షేక్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు ఇంజనీరింగ్ విద్యను వాస్తవ ప్రపంచ సవాళ్లతో అనుసంధానించుకోవడానికి, అలాగే నాయకత్వం, ఆవిష్కరణ, సాంకేతికత, దేశ నిర్మాణంపై విలువైన దృక్పథాలను పొందడానికి ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన వేదికగా నిలిచింది.



## క్రమశిక్షణతో కూడిన జీవనశైలితో లక్ష్యసిద్ధి సుసాధ్యం

- విద్యార్థులు సమయపాలనతో చదివితే విజయమే సొంతం: లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

**(ఇమ్రాన్ జోష్రి, కరీంనగర్, ప్రజాతీర్పు) సెప్టెంబర్ 1**

క్రమశిక్షణతో కూడిన దినచర్యను అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో తప్పక రాణించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్ ఆవరణలో లీడ్ ఇండియా, శాతవాహన లయన్స్ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలనతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 3 నుంచి 4 గంటలు చదవడం అలవాటు చేసుకుంటే ఆ మంచి అలవాట్లు జీవితాంతం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. "పుస్తకాలు హస్తభూషణాలు మాత్రమే కాదు.. మస్తిష్క వికాసానికి నేస్తాలు" అని పేర్కొంటూ, జీవితంలో పుస్తకాలను అత్యంత ఆత్మీయ నేస్తాలుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇష్టంతో కష్టపడి చదివి కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్, పోలీస్ అధికారి, న్యాయవాది, ఉపాధ్యాయుడు, ఔత్సాహిక వ్యాపారవేత్త వంటి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బలమైన కోరికతో పాటు పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యసాధనకు కృషి చేయాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లూ బెల్స్ హైస్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి, సుమారు 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.



## విద్యుత్ సమస్యలపై ఏడి కి వినతి - త్వరలో పరిష్కరిస్తామని హామీ

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 1 ప్రజా తీర్పు ప్రతినిధి**

మనుబోతుల గడ్డ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల గురించి గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏడికి వివరించారు. గ్రామంలో తీగలు వేలాడుతున్నాయని, స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏడి గారికి విన్నవించారు. విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు 15 రోజులుగా రావడం లేదని ఏడి కి వివరించారు సమస్యలను పరిశీలించిన ఏడి స్పందిస్తూ వీలైనంత తొందరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఇ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ శివరాత్రి వెంకన్న గొడుగు యాకన్న ఎస్కే కమలుద్దీన్ ఎస్కే నాగుల్ మీరా వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు విద్యుత్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి.. తాళిబొట్టు చోరీ

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల) సెప్టెంబర్ 01**



రాజన్న సిరిసిల్ల జిల్లా =ఽ= కాలనీ చింతల్ తానా గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒంటరిగా జీవిస్తున్న మల్లవ్వ ఉదయం ఇంటికి వచ్చి తాళం తీసి లోపలికి వెళ్లగా, అప్పటికే ఇంట్లోకి దూరి ఉన్న దుండగుడు ఆమెపై దాడి చేసి తాళిబొట్టును అపహరించి పరారయ్యాడు. దాడిలో మల్లవ్వకు నోటికి గాయాలై పళ్లు ఊడిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గొట్ల కుమార్ వెంటనే స్పందించి, ఆమెను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

- నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 1**





ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం తాండూర్ మండలంలో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. మాదారం గ్రామపంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని, నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేయూత పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు తమ పరిధిలోని పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బోయపల్లి ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఆయన విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరిశీలించారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా విధానాలను రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అదనపు తరగతులు నిర్వహించాలని, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. బోయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను కూడా పరిశీలించారు. విచారణకు హాజరైన వారి వివరాలను తెలుసుకుని, ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విచారణ ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ పర్యటనలో తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ పద్మజ, జీపీఓ పద్మ, సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ, ఉప సర్పంచ్ నల్లుల మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రరావు హౌస్ అరెస్ట్ దుర్మార్గం, అప్రజాస్వామికం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 01**

నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, రామచంద్రరావు అరెస్టు దుర్మార్గమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అక్రమ హౌస్ అరెస్టును ఖండిస్తూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీజేపీకి రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే, అధికార పార్టీ నేతలు అరాచకాలకు దిగుతున్నారని విమర్శించారు. నల్లగొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి కుటుంబ సభ్యులపై, ఆయన తల్లిపై భౌతిక దాడులు చేసిన గూండాలను వదిలేసి, బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడిని గృహనిర్బంధం చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీని మించిన అరాచక పాలన సాగుతోందని, శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మల్లేశం మండిపడ్డారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఉధృతమైన ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అరెస్టులకు బిజెపి భయపడదని , ప్రభుత్వ నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సాయిని మల్లేశం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి సంపత్ రావు గుజ్జ శ్రీనివాస్ రావు వైద రామానుజమ్ నాంపల్లి శ్రీనివాస్ సిహెచ్ నరసింహ రాజు కనుమల్ల గణపతి దండు కొమరయ్య పుప్పాల రఘు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సంగా నరేష్ బోయిని శ్రీనివాస్ కార్పొరేటర్లుతోట అనిల్ కోడూరి చంద్ర పొన్నం మొండయ్య ఏన్నం ప్రకాష్ గాజేశివరాం మండల జోన్ అధ్యక్షులు బండారి గాయత్రి తనుకు సాయికృష్ణ పాదం శివరాజ్ అవుదుర్తి శ్రీనివాస్ జాడి బాలరెడ్డి కంది రాజిరెడ్డి చింతం శ్రీనివాస్ బింగి వేణు కుంట తిరుపతి తిప్పర్తి నికేష్ అడిచెర్ల రాజు కాదర్ల విమల్ కుమార్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పర్వేజ్ ముత్యాల జగన్ రెడ్డి కచ్చుకాయల రాజు లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- 5, 6, 7వ తరగతుల్లో పలు కేటగిరీల్లో సీట్లు ఖాళీ.
- సెప్టెంబర్ 5 వరకు అవకాశం.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) సెప్టెంబర్ 01**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5, 6, 7వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమాతెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను ప్రిన్సిపల్ వెల్లడించారు. 5వ తరగతిలో ఎస్సీ కేటగిరీలో 3, బీసీ కేటగిరీలో 1, క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా 6వ తరగతిలో బీసీ కేటగిరీలో 1, క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 3 సీట్లు, 7వ తరగతిలో క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 4 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఖాళీ సీట్లకు అర్హత కలిగిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. గడువు ముగిసిన అనంతరం దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉండకపోవచ్చని తెలిపారు.సీట్ల భర్తీకి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఎంపిక ప్రక్రియ తదితర పూర్తి వివరాల కోసం తంగళ్లపల్లిలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను నేరుగా సంప్రదించాలని ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమా కోరారు. అర్హత ఉన్న విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మాసాయిపేట మండల కేంద్రంలో సీజ్ 80 టన్నుల చేసిన ఇసుకను వేలం వెయ్యబడును.. ఎమ్మార్వో జ్ఞానజ్యోతి

**(పంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) సెప్టెంబర్ 1**



మాసాయిపేట మండలం అకింపేట గ్రామ శివారులోని పలు ప్రాంతాలలో అక్రమంగా నిల్వచేసిన సుమారు 80టన్నుల ఇసుకను గతంలో మండలంలోని రెవెన్యూ అధికారులు సీజ్ చేసి మాసాయిపేట తాసిల్దార్ కార్యాలయం వెనకాల జడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో ఉంచారు. ఇట్టి ఇసుకను తేదీ సెప్టెంబర్ 8 తారీకు 2026 ఉదయం 11 గంటలకు వేలం వేయుటకు నిర్ణయించారు కావున ఇట్టి వేలంలో మండల ప్రజలు పాల్గొనేవారు ముందస్తుగా సెప్టెంబర్ 7 తారీకు సాయంత్రం నాలుగు గంటల లోపు 5వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ (ఙఙ)చెల్లించి మాసాయిపేట తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించగలరు. కావున నిర్ణయించిన తేదీ సమయానికి వేలం హాలో ప్రాంగణానికి హాజరుకావాలని పత్రిక ముఖంగా తెలియజేయడమైనది. తాసిల్దార్ జ్ఞాన జ్యోతి., ఆర్ ఐ ధన్సింగ్ తెలిపారు.

## వడ్ల కళ్ళం కోసం రైతుల నిరసన

**నిజాంసాగర్, సెప్టెంబర్ 01( ప్రజా తీర్పు):**

రైతుల భూముల సమస్యను పరిష్కరించడంతో పాటు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళూరు గ్రామస్తులు మంగళవారం నిజాంసాగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సర్వే నంబర్ 165లోని రెవెన్యూ భూమికి ఫారెస్ట్ అధికారులు కంచె ఏర్పాటు చేశారని, దీంతో ఆ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూముల సమస్యపై గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని వారు వాపోయారు. అధికారులు వెంటనే సర్వే నంబర్ 165లో సమగ్ర సర్వే నిర్వహించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. రైతులకు వడ్ల కల్లాల కోసం అవసరమైన భూమిని కేటాయించి, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన గ్రామస్తులు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో మండల సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యను ఇకనైనా అధికారులు తీవ్రంగా పరిగణించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంగళూరు గ్రామస్తులు కోరారు.



## లీడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎప్‌సెట్, ఐఐటీ పుస్తకాల అందజేత

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 1 ప్రజాతీర్పు ప్రతినిధి**

బుధరావుపేట: విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి, పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు, ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ బుధరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీకి ఎప్‌సెట్ మరియు ఐఐటీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పెర్క సునీత ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్‌ను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఎప్‌సెట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడంతో వారి పఠనాసక్తి, పోటీ పరీక్షలపై అవగాహన మరింత పెరుగుతుందని కాసుల రవికుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించడమే లీడ్ గ్రామీణ గ్రంథాలయాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రంథాలయ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు శ్రీధర్, రాజేందర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### సి పీ ఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అయ్యన్న గారి హరికృష్ణారెడ్డి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) సెప్టెంబర్ 1**

రాష్ట్రప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధముగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పర చాలని సీపీ ఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు.పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ హై స్కూల్ వెల్జిపూర్ పాఠశాలలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీ లతో నిరసన చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయులు ,ఉద్యోగులు తీవ్రంగానష్టపోతున్నారని,ఉద్యోగ భద్రత కరువయి ఉద్యోగులు మానసిక క్షోభ గురవుతున్నారని,కావున ముఖ్యమంతి రేవంత్ రెడ్డి 2.70 లక్షల ఉద్యోగుల కుటుంబాల క్షేమం ఆకాంక్షించి పాత పెన్షన్ ని పుణరుద్ధరించాలన్నారు ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాట్నపల్లిస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు, కుమారస్వామి, రాజిరెడ్డి, శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, అరుణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాలదే.

- జిల్లా కలెక్టర్ కే. హైమావతి

**సిద్దిపేట సెప్టెంబర్ 1 ప్రజా తీర్పు**

మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవన్ లో మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను తెలుసుకొని నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్చుకోవడంలో విద్యాశాఖ వెనుకబడి ఉందని అన్నారు. 89462 మంది విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా 82489 నందిని చేర్చుకోవడం జరిగిందని 7.79 % చేయాల్సి ఉందని అన్నారు. ఉపాధ్యాయులపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగితే తప్పకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారని, విద్యార్థుల ఎదుగుదలని లక్ష్యంగా తల్లిదండ్రుల ఆశయాల మేరకు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతం అధికంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల ఆధార్ నమోదు శనివారంలోగా పూర్తి చేయాలని అన్నారు. విద్యతోపాటు మోరల్ వాల్యూస్ పిల్లలకు నేర్పాలని, తమ వద్ద చదువుకున్న పిల్లలు ఏ స్థాయిలో ఉన్నా కూడా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మర్చిపోరని అది ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం అని తెలిపారు. వివిధ సంక్షేమ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు ఒకరోజు రెండు రోజులు హాలిడేస్ వస్తే ఇండ్లకు వెళ్లి త్వరగా రావడంలేదని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.కామ్ కోర్సు ప్రారంభం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 01 రవీందర్ ప్రజా తీర్పు**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.కామ్. పిజి కోర్సు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి తెలిపారు. బీకామ్ పూర్తి చేసి టీజీ సీపీజెట్ ఎంట్రన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక విద్యార్థులు పీజీ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా హుస్నాబాద్‌లోనే ఉన్న కళాశాలలో చేరి సమయం, ఖర్చును ఆదా చేసుకోవడంతో పాటు ఉన్నత విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఎం.కామ్. కోర్సు అడ్మిషన్లకు సంబంధించిన ఇతర వివరాల కోసం డాక్టర్ చంద్రమౌళిని 8897402310 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# ఉత్తరాఖండ్ పాత్రికేయ బృందం హైదరాబాద్ పర్యటన

**(వినోద్, హైదరాబాద్, ప్రజా తీర్పు) సెప్టెంబరు 1**



తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల క్షేత్రస్థాయి సందర్శన, హైదరాబాద్ నగర సుసంపన్న వారసత్వ అనుభూతి లక్ష్యంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర పాత్రికేయుల బృందం ఆగస్టు 31న నగరానికి చేరుకుంది. ఈ మేరకు డెహ్రాడూన్ పత్రికా సమాచార సంస్థ (పీఐబీ) అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవ్ సుంద్రియాల్ నేతృత్వాన 15 మంది సభ్యుల పాత్రికేయ బృందం సెప్టెంబరు 4 వరకూ వివిధ ప్రాంతాలను సందర్శిస్తుంది. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజున హైదరాబాద్‌లోని 'పీఐబీ' కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ సహా ఇతర అధికారులతో ఈ బృందం సమావేశమైంది. తెలంగాణలో పరిణామాత్మక మీడియా రంగం గురించి, కేంద్ర ప్రభుత్వ విధానాలు- ప్రధాన పథకాలు, కార్యక్రమాలపై సమాచార ప్రదానం దిశగా పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) చేపట్టిన విస్తృత సమాచార-ప్రచార కార్యక్రమాల గురించి శ్రీమతి శృతి పాటిల్ ఈ సందర్భంగా వారికి వివరించారు. ప్రగతి ప్రధాన వార్తా కథనాల నివేదన సౌలభ్యం దిశగా పీఐబీ నిర్వహించే కార్యక్రమాలు, పర్యటనలలో పాత్రికేయుల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని ఆమె ప్రస్ఫుటం చేశారు. తదనుగుణంగా హైదరాబాద్ పర్యటన అనుభవాలను ఉత్తరాఖండ్ ప్రజలతో విశదంగా పంచుకోవాలని ఆమె కోరారు. అలాగే, ఆ రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణపై అవగాహన పెంచడంలో తమ వంతు పాత్ర పోషించాల్సిందిగా సూచించారు. అనంతరం కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ పరిధిలోని 'ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్' (ఇన్‌కాయిస్)ను ఈ బృదం సందర్శించింది. సముద్ర పరిస్థితుల పర్యవేక్షణ, సునామీపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, అంచనాలు, హెచ్చరికల జారీ సహా సముద్ర సమాచార సేవలలో భారత సామర్థ్యాన్ని ఇక్కడి అధికారులు పాత్రికేయులకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సహా కార్మిక-ఉపాధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక 'ఈఎస్ఐసీ' ఆసుపత్రిని కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శించనుంది. తద్వారా పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య చర్యలు, ఉద్యోగులకు జాతీయ బీమా పథకం కింద లభించే ఆరోగ్య సంరక్షణ సేవలపై వారికి సంపూర్ణ అవగాహన కలుగుతుంది. కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గల తెలంగాణ చేనేత-చేతివృత్తుల సంబంధిత ప్రదర్శనను ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది. రాష్ట్రంలోని సంప్రదాయ చేతివృత్తులకు, కళాకారులకు చేయూతనివ్వడంలో ఈ రంగం పోషిస్తున్న పాత్రపై అవగాహనకు ఈ సందర్శన తోడ్పడుతుంది. దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నగర సుసంపన్న సాంస్కృతిక-చారిత్రక వారసత్వంపై ప్రత్యక్ష అనుభూతి దిశగా సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, లాడ్ బజార్ తదితర చారిత్రక ప్రదేశాలను కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థలు, కీలక సాంస్కృతిక ప్రదేశాల సందర్శనతో కూడిన ఈ పర్యటన సెప్టెంబరు 4 వరకూ కొనసాగుతుంది.



## పెద్ద చెరువు కట్టపై మూడవ రోజు కట్ట మైసమ్మకు ఘనంగా బోనాలు సమర్పించిన మాసాయిపేట గ్రామ ప్రజలు

**(వంజర ఎల్లం ప్రజాతీర్ణమి ప్రతినిధి మాసాయిపేట్ ) సెప్టెంబర్ 1**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో జరుగుతున్న మహంకాళి అమ్మవారి జాతర లో భాగంగా మూడవరోజు కట్ట మైసమ్మ దగ్గర పూజలు గావు రంగాలు, నిర్వహించిన గ్రామ పెద్దలు పండగలలో భాగంగా మహంకాళి అమ్మవారి జాతర జరిగిన తర్వాత కట్ట మైసమ్మకు చేయడం గతంలో నుండి ఆనవాయితీ అందులో భాగంగానే మంగళవారం నాడు కట్ట మైసమ్మ దగ్గర ఉన్న కట్ట మైసమ్మకు ఒడి బియ్యం పోసి బోనాలు తో అమ్మవారి కి సమర్పించారు. చెరువులు,కుంటలు, సరైన సమయంలో నిండుతాయని గ్రామస్తులు నమ్మకం, ఈ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు సర్పంచ్ కృష్ణారెడ్డి, పాలకవర్గం, కార్యనిర్వాకులు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ పసుల వెంకటేష్ ముదిరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్,మాజీ సర్పంచ్ లు చిన్న చౌదరి మధుసూదన్ రెడ్డి, చిట్టిమిల నాగరాజు, పాపన్న గారి శోభా సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ లు శ్రీకాంత్ నాగిరెడ్డి, ఊదండపురం నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్లు ప్రస్తుత వార్డ్ మెంబర్లు, కుల సంఘ నాయకులు వివిధ పార్టీ మండల నాయకులు మండల ప్రజలు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం చొరవతో అభివృద్ధి పథంలో హుస్నాబాద్

- ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి అదనంగా మరో రూ.3 కోట్ల నిధులు మంజూరు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 01 రవీందర్ ప్రజా తీర్పు**

హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పట్టణ కాంగ్రెస్, మున్సిపల్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. హుస్నాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడారు.ఇప్పటికే రూ.18.50 కోట్లతో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టగా అవి తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. తాజాగా మంజూరైన రూ.3 కోట్లతో పార్కు అభివృద్ధి, లైటింగ్, వాకింగ్ ట్రాక్ తదితర సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. త్వరలోనే గ్లాస్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఎల్లమ్మ చెరువు పనులు తుది దశకు చేరుకోవడంతో అదనపు నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.3 కోట్లు మంజూరు చేసిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఎల్లమ్మ చెరువుతోపాటు కొత్తచెరువు, పల్లెచెరువులను అభివృద్ధి చేస్తూ పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పట్టణ కాంగ్రెస్, మున్సిపల్ పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, వైద్యం కిరణ్ ప్రసాద్, బూరుగు లత, సావుల మంజుల, భూక్య సంపత్ నాయక్, కేశవేణి రమేష్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఎండి .హసన్, భూక్య సరోజన, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు,నాయకులు మైదం శెట్టి వీరన్న, సిహెచ్ .విద్యాసాగర్, గట్టు రాములు, డి. కొమురయ్య , తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్యవంతమైన చిన్నారులతోనే ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణం": డాక్టర్ కె. లక్ష్మణ్

**(వినోద్, హైదరాబాద్, ప్రజా తీర్పు) సెప్టెంబర్ 1**



కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం--2026పై ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్(ఐకాప్)ను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మంగళవారం ప్రారంభించారు. హైదరాబాద్ గగన్‌మహల్‌లోని ఏవీ కాలేజ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. పోషకాహారంపై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసిన సీబీసీని డాక్టర్ లక్ష్మణ్ అభినందించారు. ఈ ప్రదర్శన.. సమాచారాన్ని అందించడంతో పాటు ఆలోచనలను రేకెత్తించే అంశాలతో ఆకట్టుకుందని అన్నారు. ఇది తనకూ కొత్త విషయాలను నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో పోషకాహార ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. "దేశ నిర్మాణమంటే ఇటుకలు, సిమెంటు, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రితో కట్టడాలు నిర్మించడం మాత్రమే కాదు. చిన్నారులను ఆరోగ్యవంతులుగా, దృఢంగా తీర్చిదిద్దడమే నిజమైన దేశ నిర్మాణం. దృఢమైన చిన్నారులతోనే దృఢమైన భారత్, ఆరోగ్యవంతమైన భారత్ రూపుదిద్దుకుంటుంది" అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పోషకాహార అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత క్రియాశీల కార్యకర్తలుగా, భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. సరైన పోషకాహారంపై తల్లిదండ్రులు, చిన్నారులు, ముఖ్యంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రజా సంబంధాల కార్యక్రమాలను విద్యార్థులు ప్రాజెక్టుగా చేపట్టేలా కళాశాల యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. రక్తహీనత, తక్కువ బరువు, అధిక బరువు, ఊబకాయం, ఎదుగుదల లోపం వంటి సవాళ్లపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిత్యం డిజిటల్ పద్ధతుల ద్వారా దాదాపు 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు, సుమారు 9 కోట్ల మంది చిన్నారులను పర్యవేక్షిస్తోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో 11 లక్షలకు పైగా పాఠశాలల్లో దాదాపు 12 కోట్ల మంది చిన్నారులకు ప్రతిరోజూ వేడిగా వండిన భోజనం అందుతోందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని కూడా ప్రస్తావించారు. తెలంగాణలో వయస్సుకు తగ్గ శరీరక ఎదుగుదల లేని చిన్నారుల నిష్పత్తి 33 శాతం నుంచి 27 శాతానికి తగ్గిందని డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల కృషి, ప్రభుత్వ సహకారంతోనే ఈ మెరుగుదల సాధ్యమైందని పేర్కొన్నారు. చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహార పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని డాక్టర్ లక్ష్మణ్ నొక్కిచెప్పారు. 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. చిరుధాన్యాల పోషక విలువలు, చిన్న, వర్షాధార రైతులకు వాటితో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన చిరుధాన్య ఆధారిత పోషకాహార ఉత్పత్తుల తయారీదారులను అభినందించారు. ఆవిష్కరణలు, ఔత్సాహిక అవకాశాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న అంకుర సంస్థల వ్యవస్థను ప్రస్తావిస్తూ యువత ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే దిశగా కూడా ఆలోచించాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పోషకాహారంతోపాటు శారీరక దృఢత్వం కూడా అవసరమని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. విద్యార్థులు క్రీడలు, శారీరక కార్యకలాపాల్లో పాల్గొనాలని కోరారు. ఇదే సంకల్పంతో కేంద్రం ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ప్రాధాన్యాన్ని కూడా వివరించారు. ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు, శారీరక వ్యాయామం, యోగాను యువత రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పీఐబీ/సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. పోషకాహారమంటే కేవలం ఆహారం మాత్రమే కాదని, అది ఆరోగ్యం, ఉత్పాదకత, అభ్యాసం, జీవన నాణ్యతకు కూడా సంబంధించినదని అన్నారు. ప్రదర్శనలు, ఒగ్గుకథ, యక్షగానం వంటి సంప్రదాయ జానపద కళారూపాల ద్వారా విశ్వసనీయ పోషకాహార సందేశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) పోషిస్తున్న పాత్రను వివరించారు. పోషకాహారంపై అవగాహనను ఆరోగ్యకరమైన అలవాట్లుగా మార్చి, మరింత ఆరోగ్యవంతమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి తోడ్పడటం ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఏవీ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ అచ్యుత్ ప్రసాద్ రెడ్డి, ఏవీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ, పీఐబీ, సీబీసీ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో దాదాపు 40 పోషకాహార సమాచార ప్యానెళ్లతో ప్రదర్శన, నిపుణుల ప్రసంగాలు, ఐఈసీ స్టాళ్లు, ప్రదర్శనాత్మక కార్యక్రమాలు ఉన్నాయి. పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులపై సందేశాలను అందించే ఒగ్గుకథ, వీధి నాటకం/కోలాటం, యక్షగానం వంటి సంప్రదాయ జానపద కళా ప్రదర్శనలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి హేయమైన చర్య

- కాంగ్రెస్ గూండాల దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి: లిడా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 1 ప్రజా తీర్పు ప్రతినిధి**



బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పాటు నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల ఇంటిపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గూండాల చర్యలను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాలి తప్ప, ప్రత్యర్థి పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం, నాయకుల ఇళ్లపైకి వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. "రాజకీయ సిద్ధాంతాలను రాజకీయంగానే ఎదుర్కోవాలి.. రాళ్లు, కర్రలు, దాడులతో కాదు. బీజేపీ కార్యాలయంపై దాడి అంటే అది ఒక పార్టీపై దాడి మాత్రమే కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడి" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ కక్షలు, దాడుల సంస్కృతికి తెరలేపడం దురదృష్టకరమన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని ఎవరైనా ప్రయత్నిస్తే అది ఎన్నటికీ సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి ఘటనకు నిరసనగా ఈరోజు నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ విలువలను కాపాడేందుకు బీజేపీ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తన పోరాటాన్ని కొనసాగిస్తుందని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. దాడులతో బీజేపీని అడ్డుకోలేరు.. ప్రజా పోరాటంతో కాంగ్రెస్‌కు తగిన సమాధానం చెబుతాం అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో..28వార్డ్ కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, పార్లమెంట్ కొ–కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జీవన్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,నియోజకవర్గ నాయకులు జూలూరి మనిష్ గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు రాజేందర్, చెన్నారావుపేట్ మండల అధ్యక్షులు శేఖర్, సినియర్ నాయకులు కోమల్ రెడ్డి, అబోతు రాజు, బాల్నే జగన్, మహేందర్ రెడ్డి, దుంకా దువ్వ రంజిత్,అన్న లింగయ్య, బచ్చు ఎంకన్న, సమ్మయ్య, నూనె రంజిత్, మహిళా నాయకురాలు సరిత, ప్రతిక్ష సింగ్, కాసుల నాగేంద్రబాబు, వల్లె పర్వతాలు, ముత్యాల శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు, శివ, మరియు నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతాం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 01 రవీందర్ ప్రజాతీర్పు**

బకాయిలు చెల్లించాలని నిరసనలకు దిగితే లాఠీ చార్జీలు అక్రమ కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అణచి వేయాలని చూస్తుందని ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ ఆరోపించారు. ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం, ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ... పేద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయకపోవడంతో సుమారు రూ. 11 వేల కోట్ల బకాయలు పేరుకు పోయాయని తెలిపారు. ప్రతి ఏడాదికి సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువులకు దూరమై డ్రాప్ అవుట్ అవుతున్నారని, మరో 4.5 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించడంతోపాటు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ బకాయిలు విడుదల చేయకపోవడం చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు. కాబట్టి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ జగన్, హుస్నాబాద్ నగర కార్యదర్శి రాజు, మిషన్ సాహసి కన్వీనర్ అశ్విని, రమ్య, శిరీష,వైష్ణవి, మీనా, స్పందన, గణేష్, సాయి, కిరణ్, రాజేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల బారిన పడ్డ బాధితులకు అండగా పోలీస్: జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

- సైబర్ వారియర్ సిబ్బంది ఒకరోజు శిక్షణ, జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష
- బాధితులకు తక్షణ సహాయం అందించి, పోగొట్టుకున్న డబ్బు రికవరీ చేయడమే లక్ష్యం

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 1**

జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తున్న పోలీస్ సైబర్ వారియర్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రత్యేక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు తక్షణ న్యాయం అందించడంపై సైబర్ వారియర్స్ కు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సైబర్ మోసాలు నియంత్రణ, రిఫండ్ చేయడంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ పని చేస్తుంది అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోలీసులు తక్షణ సహాయం అందించి, వారికి పోలీస్ అండగా ఉంటుందని, పోగొట్టుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి బాధితులకు అందేలా సైబర్ వారియర్స్ వేగంగా కృషి చేస్తున్నారు అని తెలిపినారు. సైబర్ వారియర్ పోలీసు సిబ్బంది బాధితుల పిర్యాదుల పై స్పందించి కేసులు నమోదు చేయడం, నిందితుల, బాధితుల అకౌంట్స్ ను రికార్డు చేయడం, లింక్ లు నమోదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేసి త్వరగా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఆన్లైన్ పెట్టుబడులు అంతా ట్రాష్ అని ప్రజలుంగ్రహించాలి, ఆన్లైన్ పెట్టుబడులకు ఎలాంటి రక్షణ ఉండదు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుందనేది పూర్తిగా అవాస్తవం అన్నారు, అలాంటి వెబ్‌సైట్లు, యాప్‌లు అన్నీ నకిలీవి (ట్రాష్) అని ప్రజలు గ్రహించాలి అని కోరారు. ప్రజలు ఎవరూ కూడా ఆన్లైన్ పెట్టుబడి గేమ్స్ ఆడవద్దు. అత్యాశకు పోయి రక్షణ లేని ఆన్లైన్ మార్గాలలో పెట్టుబడులు పెట్టకూడదు అని సూచించారు. ఇలాంటి మార్గాల్లో సైబర్ మోసగాళ్ళు ప్రజల డబ్బును దొంగిస్తున్నారు అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను, వారి చుట్టుప్రక్కల వారిని అప్రమత్తం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇందుకోసం పోలీస్ సైబర్ వారియర్స్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరచాలని, ప్రజలకు అత్యాశ, భయం, లోపాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అత్యాశకు పోయి అనుమానాస్పదంగా ఆన్లైన్ వ్యాపారాలు నిర్వహించి, సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బులు పొందిన వారిపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' ద్వారా కేసులు నమోదు చేశాము. ఇలాంటి అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారు జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు అని ప్రజలు గ్రహించాలి. అత్యాశ కు పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులు ఇవ్వొద్దు, ఓటిపి, పిన్ వివరాలు తెలపవద్దు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ..., సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై బి ఆర్ ఎస్ నిరసన

- సెప్టెంబర్ 01- 08వ తేదీ వరకు జరిగే నిరసనలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలి.
- సెప్టెంబర్ 02 రోజున అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ.
- బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రేణులకు మంద సంజీవరెడ్డి పిలుపు.

**మేడిపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాతీర్పు)**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ లో మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా, సెప్టెంబర్ 01వ తేదీ నుంచి 08వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,1000 పరిపాలనలో మహిళలను, రైతులను, యువకులను తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల నిరసనలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు సెప్టెంబర్ 2 ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల ప్లకార్డులతో భారీ నిరసన ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యమకారులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, రామచంద్రారెడ్డి, బందారం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్‌కు ఈస్ట్ జోన్.. మెరిసిన షమీ, వైభవ్, ఇషాన్

దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ ఫైనల్ చేరింది. మంగళవారం ముగిసిన సెమీస్‌లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్.. 4 వికెట్ల తేడాతో సెంట్రల్ జోన్‌ను ఓడించి ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్ స్కోర్లు (266) సమమవగా మూడు రోజు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన సెంట్రల్.. 158 పరుగులకే ఆలౌట్ అయింది. ముకేశ్ కుమార్ (4/44), వెటరన్ పేసర్ మహ్మద్ షమీ (3/56) ధాటికి సెంట్రల్ బ్యాటర్లు క్రీజులో నిలువలేకపోయారు. అమన్ మొఖాడె (41) టాప్ స్కోరర్. 159 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ (43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40)తో పాటు కెప్టెన్ ఇషాన్ (39 నాటౌట్) రాణించడంతో ఈస్ట్ జోన్ 4 వికెట్లు మిగిలుండగానే విజయం అందుకుంది.



## రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 01**

కొండగట్టు దర్శనం అనంతరం వేములవాడ మీదుగా కామారెడ్డి వెళ్తున్న భక్తుల కారు ప్రమాదానికి గురైంది. వేములవాడ జగిత్యాల బస్టాండ్ వద్ద అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



## ఘనంగా తాల్క శత్రజ్ఞ జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు, మీడియా ప్రతినిధులు.

**బోడుప్పల్, సెప్టెంబరు 01 (ప్రజాతీర్పు):**

తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు తాల్క శత్రజ్ఞ జన్మదిన వేడుకలు బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, రామచంద్రారెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు, మీడియా ప్రతినిధులు సూర్యనారాయణ రెడ్డి, మరాటి మల్లేష్, మత్స్యగిరి, సుందర్, రాంపల్లి రమేష్, బందారి శ్రీధర్, సోనీ,చంద్రశేఖర్, సిద్దు, శ్రీను తదితరులు తాల్క శత్రజ్ఞ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సంతోషాలతో ఆనందంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# కమిషన్ల కోసమే ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం : ఏనుగు సుదర్శన్ రెడ్డి

- 8 ఏళ్లలో 47 పిల్లర్లు మాత్రమే పూర్తి.. ఇంకా 92 పిల్లర్లు పెండింగ్
- పనులు వేగవంతం చేయకపోతే ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా : హెచ్చరిక

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) సెప్టెంబర్, 1:**



మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ పరిధిలో కొనసాగుతున్న ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి పనులను మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆర్అండ్‌బీ డీఈ సరితతో పాటు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి, ట్రాఫిక్ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలివేటెడ్ కారిడార్‌పై ప్రతిరోజూ లక్షకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, లక్షలాది మంది ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంతటి కీలకమైన ప్రాజెక్టు పనులు సంవత్సరాల తరబడి నత్తనడకన సాగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2018లో ఉప్పల్ నుంచి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని, ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టును తామే చేపడతామని చెప్పి ఆర్అండ్‌బీ శాఖ పర్యవేక్షణలో పనులు కొనసాగించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అలసత్వం, అప్పటి మంత్రి మల్లారెడ్డి అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగలేదని సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెండు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గాయత్రి కన్‌స్ట్రక్షన్స్‌ను తొలగించిన తర్వాత మళ్లీ అదే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడం వెనుక కమిషన్ల వ్యవహారం ఉందని ఆరోపించారు. ఎనిమిదేళ్ల కాలంలో కేవలం 47 పిల్లర్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇంకా 92 పిల్లర్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. నెలకు సుమారు మూడు పిల్లర్ల చొప్పున పనులు జరుగుతున్న పరిస్థితిలో మిగిలిన పనులు పూర్తి కావడానికి మరో నాలుగు సంవత్సరాలకుపైగా సమయం పట్టే అవకాశం ఉందని అన్నారు. అధికారులను అడిగితే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారుల నుంచి తగిన సహకారం అందడం లేదని చెబుతున్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్నాయని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించి ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అతి త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి భారీ ధర్నా నిర్వహిస్తామని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాము యాదవ్, పార్టీ అధ్యక్షుడు జమ్ముల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువమోర్చా నాయకులు పవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు స్వరూప్, బాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకులు సుజాత రెడ్డి, స్వప్న, చంద్రశేఖర్ గుప్తా, సుధాకర్ చారి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020